కష్టపడితే 'కారు'దే విజయం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- జగ్గసాగర్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

మెట్‌పల్లి రూరల్: జగ్గసాగర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్, మే 2: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే కారు గుర్తునే విజయం వరిస్తుందని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు స్పష్టం చేశారు. గురువారం మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దొంగ హామీలిచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, రైతు రుణమాఫీ చేయలేదని, వరికి రూ.500 బోనస్ చెల్లించడం లేదని, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇవ్వడం లేదని, మహిళలకు రూ.2,500 పింఛను చెల్లించడం లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని, అందుకే కేవలం మత విద్వేషాలతో ఓట్లు దండుకునేందుకు చూస్తున్నారని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి గెలుపునకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు పుల్ల జగన్‌గౌడ్, ముదాం నర్సింలు, పిడుగు శ్రీనివాస్, గడ్డం రాంరెడ్డి, పీసు తిరుపతిరెడ్డి, ఆరెళ్ల రాజాగౌడ్, గడ్డం చిన్నారెడ్డి, సుర్కంటి చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వినోద్‌కుమార్

లక్ష్మీనారాయణకు బీఆర్ఎస్ కండువా కప్పుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

మల్యాల, మే 2 : మండలంలోని ఓగులాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు ఎదులాపురం లక్ష్మీనారాయణ బీజేపీ పార్టీని వీడి కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. కరీంనగర్‌లో వినోద్‌కుమార్ బీఆర్ఎస్ కండువాను లక్ష్మీనారాయణకు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అల్లూరి అనిల్‌రెడ్డి, నాయకులు అమీర్ తదితరులున్నారు.

పసుపు @ రూ.16,566

మెట్‌పల్లి, మే 2 : మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పసుపు ధరలు ఇలా ఉన్నాయి. కాడి రకం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.16,566, కనిష్ఠంగా రూ.12,516, పసుపు గోళ క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.15,053, కనిష్ఠంగా రూ.12,516, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.13,333, కనిష్ఠంగా రూ.12,311 ధర పలికింది. ఇప్పటివరకు మార్కెట్‌లో 28,113 క్వింటాళ్ల పసుపు కొనుగోళ్లు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All
NAME CHANGE
★Muthyala Himesh Chandra Reddy, S/o. Muthyala Sripal Reddy, H.No. 10-399, Yellareddypet Proper & Mandal Rajanna Sircilla Dist. My Son Name was changed as Muthyala Sree Saketh reddy S/o. Muthyala Sripal Reddy.
NTK-311298
CHANGE OF NAME
★I, ADUMYAKALA NITHIN S/o. ADUMYAKALA LAXMIRAJAM, R/o. 3-63, FAZIL NAGAR, VEMULAWADA, RAJANNA SIRCILLA, TS. Changed My Name As ADUMYAKALA NITHIN YADAV S/o. ADUMYAKALA LAXMAN
NT-334252
★I, KOREPU MANJULA W/o. KOREPU SRIDHAR, R/o. 2-17, HANUMANJIPET, V/o. VEMULAWADA RURAL, RAJANNA SIRICILLA, TS. Changed My Minor Daughter Name' From KOREPU SMARANI to KOREPU MANISHA
NT-334252
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కేసీఆర్ పాలనలోనే సంక్షేమాభివృద్ధి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- జగిత్యాల పట్టణంలో ముమ్మర ప్రచారం

వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, మే 2 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాలలో 1,2,3,4,17,18,19 వార్డుల్లో నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత ప్రభుత్వంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. ప్రతిపక్ష పార్టీల అబద్ధపు హామీలను ఎండగట్టారు. 5వ తేదీ ఆదివారం కేసీఆర్ రోడ్‌షో ఆహ్వాన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాలలో కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలని, వార్డు ప్రజలకు అభివృద్ధితో కూడిన ఆహ్వాన పత్రికను అందజేశామని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.350 కోట్లతో 4,520 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మించామన్నారు. ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని, తొమ్మిదిన్నరేళ్లలో జగిత్యాల నియోజకవర్గ రూపురేఖలు మారాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్థలాల్లో యావర్ రోడ్డులో వెడల్పు చేశామని, నేడు జిల్లా కేంద్రంలో రహదారుల ఆక్రమణలు పెరిగాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై ప్రజల్లో విశ్వాసం తగ్గిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి, కేసీఆర్ ప్రతిపాదించిన బాజిరెడ్డి గోవర్ధన్ గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌పై ప్రజల్లో విశేష ఆదరణ ఉన్నదని, గెలుపు ఖాయమన్నారు. ఆయన వెంట నాయకులున్నారు.

కొండగట్టులో ఆలయ ఉద్యోగులపై చర్యలు

- దేవాదాయ కమిషనర్‌కు కలెక్టర్ నివేదిక
- నిబంధనలకు విరుద్ధంగా 11 మంది సెక్యూరిటీ గార్డుల నియామకంపై సీరియస్

మల్యాల, మే 2: కొండగట్టు అంజన్న క్షేత్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా 11 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను నియమించి, జీతాలు చెల్లించిన విషయంపై కలెక్టర్ యాస్మిన్ బాషా సీరియస్ అయ్యారు. సొసైటీ లేదా ఏజెన్సీల ద్వారా సెక్యూరిటీ గార్డుల సేవలను వినియోగించుకోవాల్సి ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోలేదు. ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండా సెక్యూరిటీ గార్డులను నియమించి 2023 ఏప్రిల్ నుంచి 2023 డిసెంబర్ దాకా జీతాలు చెల్లించారు. ఈవిషయాన్ని గుర్తించిన కలెక్టర్ గతంలో ఈవోగా పనిచేసిన వెంకటేశంతోపాటు ఇద్దరు పర్యవేక్షకులకు మెమోలు జారీచేశారు. అయితే ఈవోతోపాటు పర్యవేక్షకులు తమ వివరణ ఇచ్చినప్పటికీ సంతృప్తి చెందని కలెక్టర్, వారిపై చర్యలకు ఉపక్రమించారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ ఈ వ్యవహారానికి సంబంధించిన నివేదికను దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్‌కు ఇటీవలే పంపించారు. ఇప్పటికే ఆలయ నిధులు పక్కదారిపట్టిన విషయంలో పలువురిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా సెక్యూరిటీ గార్డుల వ్యవహారం బయటికిరావడం, చర్యలు తీసుకోవాలంటూ దేవాదాయ కమిషనర్‌కు కలెక్టర్ నివేదించడంతో ఆలయ ఉద్యోగుల్లో గుబులు మొదలైంది.

ఓగులాపూర్‌లో అక్కాచెల్లెళ్ల మిస్సింగ్

- ఆలస్యంగా వెలుగులోకి ఘటన..
- ఠాణాలో తండ్రిఫిర్యాదు

మల్యాల, మే 2: ఓగులాపూర్‌కు చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు అదృశ్యమయ్యారు. గత నెల 30 రాత్రి 11 గంటలకు కనిపించకుండాపోగా, బుధవారం రాత్రి తండ్రి ఠాణాలో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఎస్ఐ అబ్దుల్ రజాక్ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన బొజ్జబాబు-లక్ష్మి దంపతులకు ఇద్దరు కూతుర్లు వైష్ణవి(17), ప్రసన్న(15) ఉన్నారు. లక్ష్మి 25 రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నది. భార్య మరణాంతరం బాబు ఇద్దరు కూతుళ్లతో గ్రామంలో ఉంటున్నాడు. గత నెల 30న మంగళవారం రాత్రి కూతుళ్లు, తండ్రి ఇంటి దాబాపై పడుకున్నారు. రాత్రి 11 గంటలకు అక్కాచెల్లెళ్లు బహిర్భూమి కోసం కిందికి వచ్చారు. ఎంతసేపయినా తిరిగి రాకపోవడంతో తండ్రి కిందికి వచ్చి చూడగా కనిపించలేదు. తెల్లవారి బంధువులు, తెలిసిన వారి ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బాబు బుధవారం రాత్రి మల్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వైష్ణవి, ప్రసన్నల ఆచూకీ తెలిసిన వారు మల్యాల సీఐ 8712656818, ఎస్ఐ 8712656830 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

మల్యాలలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

పెగడపల్లి : రాజరాంపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్యాల, మే 2 : జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు గురువారం విస్తృత ప్రచారం చేశారు. మల్యాల మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధితో పాటూ మండలంలోని పలు గ్రామాల్లో కరీంగనర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇక్కడ గ్రామాల అధ్యక్షులు, మహిళా నాయకులున్నారు.

మేడిపల్లి, మే 2 : కారు గుర్తుకు ఓటు వేసి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీటీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు కోరారు. భీమారం మండలం మన్నెగూడెంలో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఇక్కడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, డైరెక్టర్ కొండ కిషన్, నాయకులు కైరంకొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

కథలాపూర్, మే 2 : సిరికొండ, పోతారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు మామిడిపెల్లి రవి, బొడ్డు బాలు, ఎంజీ రెడ్డి, సాయన్న, జలేందర్, దశగౌడ్, నర్సయ్య, లింబాద్రి, శ్రీధర్, ప్రకాశ్, రవీందర్, ముజీబ్, కిరణ్, ఇక్బాల్ ఉన్నారు.

సారంగాపూర్, మే 2 : బీర్‌పూర్ మండలంలోని చర్లపల్లి, రంగసాగర్ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరగడంతో పాటు ఉపాధిహామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, బీఆర్ఎస్ నాయకుడు నారపాక రమేశ్, ప్రధాన కార్యదర్శి శీలం రమేశ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రావు, యూత్ అధ్యక్షుడు గాజర్ల రాంచంద్రంగౌడ్, ఎంపీటీసీ సృజనసుశిన్, మాజీ సర్పంచులు ప్రభాకర్, బోడ స్వప్న సాగర్, చిక్రం సుగుణ మారుతి, నాయకులు ఆడెపు రవి, సంపత్, తిరుపతి, రాజేశ్, హరి నాయక్, గంగరాజం, లక్ష్మణ్, సురేశ్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్, మే 2 : మండలంలోని సాతారం గ్రామంలో నిజామాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కారు గుర్తు ఓటేయాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బొడ్డు రాజేశ్ ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ గ్రామాధ్యక్షుడు చిన్న రాజం, సోషల్ మీడియా కన్వీనర్ బాలు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, నాయకులు గోపీ, ప్రవీణ్, రాజేశ్‌కుమార్ కిషన్, రాహుల్ ఉన్నారు.

పెగడపల్లి, మే 2 : రాజరాంపల్లి, కీచులాటపల్లి గ్రామాల్లో గురువారం పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి ఎంపీగా ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, కార్యదర్శి బండి వెంకన్న, మాజీ మార్కెట్ చైర్మన్ నగావత్ తిరుపతినాయక్, నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, రాచకొండ ఆనందం, సాయిని రవీందర్, నాగుల రాజశేఖర్‌గౌడ్, ఇరుగురాల అజయ్, లక్ష్మణ్, కిరణ్‌కుమార్, కనకయ్య, పద్మ, గంగవ్వ, జమున తదితరులున్నారు.

వెల్గటూర్, మే 2 : కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వెల్గటూర్ మండలం ముత్తునూర్, జగదేవ్‌పేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కునమల్ల లక్ష్మి లింగయ్య, వెల్గటూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచందర్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి జూపక కుమార్, నాయకులు అనుమాల తిరుపతి, గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, సంగ శ్రీధర్,లక్కాకుల వేణు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల సురేష్, మూగల సత్యం, పెద్దూరి భరత్,గడ్డం తిరుపతి రెడ్డి, గొల్ల విష్ణు, కుషనపల్లి రవి, రాజమ్మ, ఆశీర్వదం, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

గుడులు దోత్తే సరిపోతలేదని.. ఇండ్లల్లో చోరీలు

- పది కేసుల్లో జైలుకెళ్లినా మారని బుద్ధి
- జైల్లో పరిచయమైన మరో దొంగతో కలిసి చోరీలు

జగిత్యాల కలెక్టరేట్, మే 2 : ఆలయాల్లో చొరబడి హుండీలు పగులగొట్టి సొత్తు ఎత్తుకెళ్లిన కేసుల్లో పలుమార్లు జైలుకెళ్లాడు. అయినా బుద్ధి మారలేదు. ఆలయాల్లో చోరీచేస్తే ఏందొరకవు... ఇండ్లల్లో చొరబడితే పెద్ద మొత్తంలో నగదు, నగలు దొరుకుతాయని జైల్లో పరిచయమైన మరో దొంగ చెప్పగా అతడితో కలిసి జగిత్యాల పట్టణంలో పలు ఇండ్లల్లో చోరీలకు పాల్పడ్డారు. చివరికి పోలీసులకు చిక్కారు. జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం సాయంత్రం జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి చోరీలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చూపి వివరాలను వెల్లడించారు. కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్టకు చెందిన విబూది శేఖర్ గత ఐదేళ్ల నుంచి జగిత్యాలలోని వివిధ ప్రాంతాల్లో చిన్న గుడిసె వేసుకుని జీవిస్తూ ప లు ఆలయాల్లో చొరబడి హుండీలు పగులగొ ట్టి దొరికినంత ఎత్తుకెళ్లి జల్సాలు చేసేవాడు. ఇలా పది దొంగతనాల కేసుల్లో దొరికిన శేఖర్ పలుమార్లు జైలుకు వెళ్లాడు. శేఖర్‌కు దొంగత నం కేసులో జైలుకు వచ్చిన బుగ్గారం మండ లం బీర్‌సాని గ్రామానికి చెందిన గుమ్మాల వెంకటేశ్‌తో పరిచయం ఏర్పడింది. ఆలయా లు, గుళ్లలో దొంగతనం చేస్తే డబ్బులు ఎక్కువ దొరుకవు...ఓ మంచి ఇల్లు చూసుకుని చొరబడితే పెద్ద మొత్తంలో నగదు, నగలు దొరుకుతయని శేఖర్‌కు వెంకటేశ్ తెలిపాడు. ఇద్దరు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత జట్టు గా ఏర్పడి జగిత్యాల పట్టణంలో ఏడు ఇండ్లలో చొరబడి రూ.1.11 లక్షల నగదు, ఎనిమిది తులాల వెండి నగలు చోరీ చేశారు. జగిత్యాల పట్టణ పోలీసులు కరీంనగర్ రోడ్డువైపు గల చిన్నకెనాల్ వద్ద గురువారం వాహనాలు తని ఖీ చేస్తుండగా, పోలీసులను చూసి ఇద్దరు వ్య క్తులు పారిపోయేందుకు ప్రయత్నించారు. పో లీసులు వారిని వెంబడించి పట్టుకుని విచారించగా, జగిత్యాల పట్టణంలో ఏడు ఇండ్లలో చో రీలకు పాల్పడిన విషయాన్ని ఒప్పుకున్నారు. చోరీ సొమ్ములతో ఇద్దరు జల్సాలు చేస్తారని, జల్సాలకు ఖర్చు పోనూ వారి వద్ద నుండి రూ. 67,200 నగదు, ఎనిమిది తులాల వెండి రికవరీ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

కోరుట్ల రూరల్: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

కోరుట్ల రూరల్, మే 1: నిజామాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కోరారు. గురువారం కోరుట్ల మండలం మోహన్‌రావుపేట, చిన్నమెట్‌పల్లి, జోగిన్‌పల్లి గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేండ్లలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి పనులను వివరించారు. ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌లో వినిపించేందుకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారి శెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, మే 2 : బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని హైదర్‌పల్లి, సోమన్‌పల్లి, గుల్లపేట, కన్నాపూర్ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయా గ్రామాల్లో ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటువేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. ఇక్కడ మండలాధ్యక్షుడు బాల ముకుందం, ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు సింగం అరుణ, అంజయ్య, రమ్య, తిరుపతి రెడ్డి, సుధాకర్, నాయకులు గంగారెడ్డి, గంగాధర్, రాజిరెడ్డి, రాములు, నాయకులు, పాల్గొన్నారు.

అభివృద్ధి సాధకుడు వినోద్‌ను ఆదరించండి

- సుంకె మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ప్రచారం

మల్యాల మండల కేంద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల, మే 2 : కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఓటర్లను కోరారు. మల్యాల మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ, ఈ ప్రాంత సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా పార్లమెంట్‌లో వినోద్‌కుమార్ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగం శ్రీనివాస్, సంగ సత్తన్న, శ్రీనివాస్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

'ఈశ్వర్'ను పెద్దపల్లి ఎంపీగా గెలిపించండి

- కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని
- రెండు గ్రామాల్లో ప్రచారం



గోవిందపల్లిలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న ఈశ్వర్ కూతురు నందిని

గొల్లపల్లి, మే 2 : ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా మాజీ మంత్రి బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ రెండు గ్రామాల్లో ఈశ్వర్ కూతురు నందిని ప్రచారం చేశారు. గురువారం గొల్లపల్లి మండలంలోని గోవిందపల్లి, గుంజపడుగు గ్రామాల్లో ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం అమ్మకానికి వచ్చిన రైతులు, కూలీలు, ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ధర్మపురి అభివృద్ధికి అహర్నిశలు కష్టపడ్డ నాయకుడు ఈశ్వర్ అని, మీ కష్ట సుఖాల్లో నేనున్నాననే నేతను గెలిపించుకోవాలని కోరారు. ఇక్కడ జడ్పీటీసీ జలందర్, ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ సత్యం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రవీందర్, కోఆర్డినేటర్ గంగాధర్, నాయకులు మల్లేశం, శ్యాం, అశోక్‌రావు, కిషన్, రాజేందర్, గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమం

పాట పాడుతున్న మౌనిక

మల్లాపూర్, మే 2: మండలంలోని రేగుంట గ్రామంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా గురువారం రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ అండ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం అలరించింది. కార్యక్రమంలో జానపద గాయని మామిడి మౌనిక, సినీ రచయిత కవి ఎస్‌వీ మల్లిక్‌తేజ, సంగీత దర్శకుడు రచయిత వేములవాడ మహిపాల్, రేగుంట ఆల్‌యూ త్ అసోసియేషన్ అండ్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేశ్ యాదవ్, ఉపాధ్యక్షులు శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవరాజం, కోశాధికారి రమేశ్, సభ్యులు అశోక్ రెడ్డి మహిపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్

కొడిమ్యాల, మే 2 : ఓ ఇంట్లో చొరబడి నగలు, సొత్తు ఎత్తుకెళ్లిన దొంగను అరెస్ట్ చేసినట్లు మల్యాల సీఐ నీలం రవి తెలిపారు. కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించిన సీఐ వివరాలు వెల్లడించారు. కొడిమ్యాల మండలం అప్పారావుపేట రొండ్ల ప్రమీల ఇంట్లో ఫిబ్రవరి నెలలో దొంగలు ఇంట్లో చొరబడి నగలు, నగదు ఎత్తుకెళ్లారు. బాధిత మహిళ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ సందీప్ విచారణ చేపట్టారు. గురువారం జేఎన్‌టీయూ కళాశాల వద్ద ఎస్ఐ తనిఖీలు చేస్తుండగా, బైక్‌పై ముగ్గురు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా, పారిపోయారు. పోలీసులు వెంబడించి, హన్మకొండ పట్టణం నయీంనగర్‌కు చెందిన పాశం పవన్‌ను పట్టుకున్నారు. విచారించగా, రథా స్వా మి, అంజిలతోకలిసి ఫిబ్రవరిలో ప్రమీల ఇంట్లో చోరీ చేసిన విషయాన్ని ఒప్పుకున్నాడని తెలిపారు. పవన